అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు ఇస్తాం

జీళ్ళచెరువులో లబ్ధిదారులకు ప్రొసిడింగ్ కాపీలు ఇచ్చిన మంత్రి..
ఇళ్ళు రాలేదని ఎవరు అధైర్యపడోద్దు..
మంజూరైన ప్రతి ఒక్క లబ్ధిదారులు ఇండ్ల నిర్మాణం ప్రారంభించాలి..
మూడు విడతల్లో ఇందిరమ్మ ఇండ్ల డబ్బులిస్తాం..
రాష్ట్ర రెవెన్యూ గృహనిర్మాణ,సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి..

పాలేరు అర్పి,24 మే(తరంగాలు): అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తామని రాష్ట్ర రెవిన్యూ గృహ నిర్మాణ సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగలేటి శ్రీనివాస్ రెడ్డి ప్రజలకు హామీ ఇస్తూరు అర్హులైన ప్రతి ఒక్క కుటుంబం ఇల్లు నిర్మించుకోవాలనేది ప్రభుత్వ లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు. కూసుమంచి మండలంలోని చిన్న పోచారం, జీళ్ళచెరువు గ్రామాల్లో వర్షంలోనిచిన మంత్రి పొంగలేటి శ్రీనివాస్ రెడ్డి ఎంపికైన ఇందిరమ్మ గృహం నిర్మాణ లబ్ధిదారులకు ప్రొసిడింగ్ కాపీలను అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి పొంగలేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మక ప్రవేశపెట్టిన ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని అర్హత కలిగిన ప్రతి ఒక్క కుటుంబానికి మంజూరు చేయాలని సీఎం రేవంత్ రెడ్డి లక్ష్యమని స్పష్టం చేశారు. మొదటి విడతగా వేలాదిమందికి మంజూరు చేసి వారికి మొదటి విడత నిధులను కూడా నేరుగా లబ్ధిదారులు ఖాతాలోనే జమ చేయరు అరగిందన్నారు నియోజవర్గానికి 3500 రొప్పున ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేస్తున్నామని రెండో విడతగా మరో 3500 ఇచ్చేందుకు తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం సిద్ధంగా ఉందని స్పష్టం చేశారు మొదటిగా దీంలను కడుపేదలు కూడు లేని వారు ఇండ్ల నిర్మాణం చేసుకోవాలి, ఆ తర్వాత కలిగిన ప్రతి ఒక్కరికి ఇందిర మెట్ల మంజూరు చేస్తామని హామీ ఇస్తారు. ఇళ్లు రాలేదని ఏ ఒక్కరు కూడా బాధపడాల్సిన అవసరం లేదు అని అన్నారు. తెలంగాణ ప్రభుత్వం అర్హులకు ఇందిరమెళ్కు మంజూరు చేసి తీరుతుందని హామీ ఇస్తారు.గత 15 ఏళ్ల పాటు రాష్ట్రాన్ని పరిపాలించిన బీ ఆర్ ఎస్ పార్టీ ప్రభుత్వం నిరుపేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను ఇస్తామని మాయమాటలు చెప్పి ప్రజలను మోసం చేసిందని విమర్శించారు. జీనిగ మందలూనికి 100 డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను కూడా ఇన్నర్లేకపోయారని విమ్మర్శించారు. బీఆర్ఎస్ పార్టీ నాయకులు నేడు రేయ్యాల వేదాలు వల్లింపినట్టుగా ఇందిరమ్మ ఇండ్ల పై ప్రకటనలు చేయరం విడ్డరంగా ఉందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం, సీఎం రేవంత్ రెడ్డి రాయుకత్తులో అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇళ్లు ఇస్తానని హామీ ఇస్తారు. ఇందులో ఇండ్లు మంజూరైన ప్రతి ఒక్కరు తప్పనా ఇంటి నిర్మాణం ప్రారంభించాలని కోరారు. అధికారులు లబ్ధిదారులను నమమ్మడం చేసుకొని ఇంటి నిర్మాణం తప్పనా ప్రారంభించే విధంగా చర్యలు తీసుకోవాలని అదేశించారు. ఈ కార్యక్రమంలో సి డి సి చైర్మన్ ఎర్రబోయి నూర్యనారాయణ రెడ్డి, ఇన్చార్జ్ తహసిల్దార్ కిరుణ్రత్, వ్యవసాయ శాఖ డిప్యూటీ అధికారిణి సరిత, ఏపో రామచరు వాణి, ఎంపీపీలో వేణుగోపాల్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు, ప్రజాప్రతినిధులు హాజరైయ్యారు.

తహసిల్దార్ కార్యాలయం ఎదుట దళితుల ధర్నా

పాలేరు అర్పి,24మే(తరంగాలు): పాలేరు నియోజకవర్గంలో కూసుమంచి మండలం, గట్టు సింగారం గ్రామానికి చెందిన దళిత రైతులు లంబవల్లి ఈదయ్య మరియు కంకాలా వీరస్వామిలు గత 50 ఏళ్లుగా సేర్వం చేసుకుంటూ జీవనం కొనసాగిస్తున్నారు. ఆ భూమిపై దాదాపు ఐదు లక్షల రూపాయల వ్యయంతో లెవెలింగ్ అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారు. కానీ ఇదేవల కాలంలో ఒక ప్రైవేట్ వ్యక్తికి దారిగా అవసరం అంటూ, ఇన్చార్జ్ తహశీల్దార్ కరుణ శ్రీ .పని నెలలుగా ఈ రైతులను బెదిరిస్తూ తీవ్ర వేధింపులకు గురిచేస్తున్నారు.ఈ వేధింపులు దళిత రైతుల ఆత్మగౌరవాన్ని దెబ్బతీసివ్యక్తికి అధికారులు పొరపాటేదేదు. దళితుడు లంబవల్లి ఈదయ్య అనే రైతు ఈ ఒత్తిళ్లను తట్టుకోలేక దురదృష్టవశాత్తు ఆత్మహత్యకు పాల్పడిన విషాద ఘటన జరిగింది.ఇదేవల డ్యూటీ తరువాత ప్రైవేట్ సెటిల్మెంట్లకు మద్దతుగా, ఎలివేంటి నోటీసులు ఇవ్వకుండా తహశీల్దార్ కరుణశ్రీ వ్యక్తిగతంగా రాకపాతించరని, "నుద్రితశరం, రోర్తు క్రేస్తం" అంటూ బెదిరించడం వట్ల ప్రాణస్యుల శీఘ్ర అభావం వ్యక్తం చేశారు. దీంతో గట్టుసింగారం గ్రామానికి చెందిన దళిత కుటుంబాలా నుండి సుమారు 50 మంది పైగా దళితులు కూసుమంచి తహశీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నాకు దిగారు.ఈ సందర్భంగా సంఘటన స్థలానికి వచ్చిన అర్హీదోసు రైతులు ప్రశ్నించగా, అర్హీదో స్పందించి. తహశీల్దార్ కరుణశ్రీ కి సమస్యను పరిష్కరించాలని స్పష్టంగా ఆదేశించారు. అనంతరం కరుణ శ్రీ దగ్గిపట్టి భూవివ్యక్తులో అట్టి దళిత భూములకు సర్వం కలిగించకుండా, గ్రామస్థుల సమక్షంలో రైతులతో చర్చించి పరిష్కారం కోసం ముందుకు వస్తానని హామీ ఇస్తారు.ఇతులకు మట్టితోటనుకు చెప్పిన వ్యక్తికి ఆగమనించేందుకు చర్యలు తీసుకుంటామని, పచ్చి రెండు రోజుల్లో సమస్య పూర్తిగా పరిష్కారమవుతుందని అధికారులు స్పష్టం చేయడంతో ధర్నా ఆత్మాశ్రితంగా విరమించబడింది.ఈ సంఘటన దళితుల భూములకు రక్షణ కల్పించాల్సిన అవసరాన్ని మరియు అధికార వ్యవస్థ దళితులకు ఏ విధంగా న్యాయం చేయాలో స్పష్టంగా నిరూపిస్తుంది. భువవ్యక్తులో ఇలాంటి దౌర్జన్యాలకు తావులేకుండా, భూములపై పూర్తి హక్కులు కలిగిన రైతులకు న్యాయం జరగాలని ప్రభుత్వాన్ని, ఉన్నతాధికారులను కోరుకున్నాము. ఈ కార్యక్రమంలో బి.డి.ఎస్.ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి గోపి వినయ్ కుమార్, టీఆర్ఎస్ పార్టీ టీఎస్ సెల్ పాలేరు నియోజకవర్గ అధ్యక్షులు భారీ మల్లారా యాదవ్, గ్రామ పెద్దలు పెరుగు సైదులాబు యాదవ్, జొజ్జు ఉపేందర్ మాదిగ, మేడేపల్లి ఉపేందర్, రాట్ల రత్నమ్మ,శిల్పా రాజు,కాలకోండ సీలయ్యరామచేవ,చట్ల పెద్ద భద్రయ్య, కలకొండ లక్ష్మీనారాయణ, మోదుగు లక్ష్మి ,పిట్ట రమాదేవి, కలకొండ శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

దళిత భూములల్లో అన్యాయంగా రాళ్లు పాతిచిన ఎమ్మార్వోపై దళితుల తీవ్ర నిరసన

భ్రూణ హత్యలు నివారించాలి

జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి. రవి రాథోడ్

మహబూబాబాద్, మే.24, (తరంగాలు): జిల్లా కలెక్టరేట్ లోని వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయంలో డిప్టిక్ లెవెల్ కోఆర్డినేషన్ కమిటీ మీటింగ్, మెడికల్ ఆడిట్ సెల్ (ప్రెగ్నెన్సీ, పి. సి. పి.ఎన్.డి.టి అక్షి ల పై జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారి డాక్టర్ బి రవి రాథోడ్ శనివారం సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా అధికారి మాట్లాడుతూ జిల్లాలో ఫిమేల్ లింగ నిష్పత్తి తక్కువగా ఉందని, అబార్షన్స్ రేట్ ఎక్కువగా ఉందని, ఎత్తుడికి ఫిమేల్ లింగ నిష్పత్తి తక్కువగా ఉన్న మండలాలలో ప్రజలో అవగాహన కల్పిస్తామని, ఆరోగ్య సిబ్బంది ఎక్కువైన ప్రాంతాలలో నైనా అబార్షన్స్ జరిగితే వెంటనే, ఎంటిపి అక్షి ప్రకారం వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని అన్నారు.ఈ కార్యక్రమంలో కమిటీ మెంబర్సు డాక్టర్ జగిడిశ్వర్ పీడియాట్రీషన్, నాగేష్, గవర్నమెంట్ ప్లీడర్, డాక్టర్.మీనాక్షి గైనకాలజిస్ట తదితరులు పాల్గొన్నారు.

ఎర్రగడ్డతండా గిరిజన బిడ్డ

"ఐఐఎంకు ఎంపిక"

పాలేరు అర్పి, 24మే (తరంగాలు).:కూసుమంచి మండలం ఎర్రగడ్డ తండా గ్రామానికి చెందిన రైతు కుతారు బజ్జం కు ఎంపికైంది.. రైతు సమన్వయ సమితి కూసుమంచి మండల మాజీ అధ్యక్షులు బానోతు రామ్ కుమార్ నాయక్- పద్మ కూతురు బానోతు జ్యోత్స్న(20) ఐటీఎతో జేఈస్పాయిలో నిర్వహించిన ఐఐఎం పరీక్ష ఫలితాలలో ఉన్నత ర్యాంకు సాధించి పంజాబ్ రాష్ట్రంలోనే అమృత్ సర్ సీటు సాధించడం జరిగింది. ఒక మారుమూల గ్రామంలో మధ్యతరగతి రైతు కుటుంబంలో పుట్టి సీటు సాధించినందుకు గ్రామ ప్రజలు, బంధోజీ యూత్మాన్సం పార్టుల వజ్జతు చేస్తున్నారు. పేదరికానికి చదువు అడ్డు కాదని మరోసారి నిరూపించిన బానోతు జ్యోత్స్న హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేస్తున్నారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

పదో తరగతి పూర్తయ్యి పాతిక వసంతాలు

ఆళ్లగడ్డ ప్రతినిధి, మే 24, (తరంగాలు): మండలంలోని సిమ్మాత్ నగర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి 1999-2000 బ్యాచ్ కి చెందినవారు 25 సంవత్సరములు పూర్తయిన సందర్భంగా పూర్వ విద్యార్థిని, విద్యార్థులు కలుసుకోకొని ఆత్మీయ సమ్మేళనం జీ పాటలా సిల్వర్ జూబ్లి ఉత్సవాలు ఉత్సాహంగా నిర్వహించుకున్నారు. తమతో చదువుకున్న తోటి స్నేహితులతో పరస్పరం తమ స్మృతులు పంచుకున్నారు. చిన్ననాటి మధుర జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ ఆనందంగా గడిపారు. ఈ యొక్క కార్యక్రమంలో ఆ బ్యాచ్ పూర్వ విద్యార్థులు రాజ్ కుమార్, మహమ్మద్ జఖీల్, మహమ్మద్ అక్బర్, రోమయ్య, సందీప్, శ్రీనివాస్, సాలయ్య, ఎంటీ ఖాసిం, వై. నరేష్, మహేందర్, బక్కం రాజు, యు. నాగరాజు, వైనాగరాజు, శోభన్ బాబు, ఆనమయ్య కుమార్, మంజుల, సురంజని, ఆనసూర్య, సంధ్య, నరోజ, నాగలక్ష్మి, అరుణ, శోభారాణి తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన శిక్షణ తరగతులు



ఆళ్లగడ్డ ప్రతినిధి,మే24,(తరంగాలు):మండలంలోని ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు,ఉపాధ్యాయులకు బడి రోజులగా జరుగుచున్న మూగిన శిక్షణ సమావేశానికి మండల విద్యాధికారి రఘునందన్ రెడ్డి హాజర్తి, సుక్షితులైన సుదీర్ర అనుభవం ఉన్న ఎంఆర్పీలు నర్లెళ్లకు వారిగా వారి వారి అనుభవాన్ని రంగరించి ఉపాధ్యాయులకు,అలలు,పాటలు, సామూహిక కృత్యాలు, ఆధారంగా మరియు సమర్థవంతమైన చర్యలతో అందించాల్సిన అన్ని అంశాలను క్షుణ్ణంగా చేరవేసారని అట్టి అంశాలన్నింటినీ ఉపాధ్యాయుల పాఠశాలల్లో విద్యార్థిని విద్యార్థులకు అందజేసి,వారు తమ జీవితంలో అనువదించుకునేలాటు చేయాలని ఉపాధ్యాయులకు సూచించారు. ఆళ్లగడ్డ మండలంలో సూరారం గ్రామము నుండి ఉన్నత స్థాయిలో ఉన్న ఐ ఎఫ్ ఎం రాజు జూనియర్ మీటింగ్ ద్వారా వారు వారి వారి అనుభవములను ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులను గుర్తు సుకొని ఊరోజు మేము ఈ స్థాయిలో ఉండటానికి ఉపాధ్యాయులే అని తెలియజేశారు. నిరుపేద విద్యార్థిని, విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలలు ఎంతో ఉపయోగకరమైన దానికి నేనే నిదర్శనమని తెలియజేశారు. కనుక విద్యార్థుల సమిచారు కృషి చేయాలని వారు సూచించారు. బడి రోజుల వృత్తంతర శిక్షణ పొందినటువంటి ఉపాధ్యాయులు ఇక్కడ విద్యాలు చేసిన మౌలిక పనులకు ఎంతఱ,ఎం ఆర్ పి లకు ధన్యవాదాలు తెలియజేసి, నంతోషం వ్యక్తం చేశారు. బడ్డి శిక్షణా కార్యక్రమంలో ఎం ఆర్ పి లుగా డి. రామానుజన్, రోమయ్య, మహేందర్, నాగరాజామ్, సుధాకర్ రెడ్డి, శ్రీకాంత్, శ్రీనివాస్ వెంకటేశ్వర్లు వ్యవహరించారు.

లైట్లు ప్రారంభించిన మాజీ సర్పంచ్

బ్యాంగి ఆనంద్ కుమార్



కల్లూరుర్తి,మే 23. తరంగాలు (ప్రతినిధి):నాగర్ కర్నూల్ జిల్లా కల్లూరుర్తి పట్టణంలో విద్యానగర్ 11వ వార్డులో ఘనంగా లైట్లు ప్రారంభించిన మాజీ సర్పంచ్ బ్యాంగి ఆనంద్ కుమార్, ఈ సందర్భంగా ఆయన కల్లూరుర్తి మాజీ సర్పంచ్ బ్యాంగి ఆనంద్ కుమార్ మాట్లాడుతూ, ప్రజలకు విద్య ఎంత అవసరమో విద్యుత్ కూడా అంతే అవసరం, ఎవరు కూడా చీకటిలో ఉండకూడదు, మనవన రాకపోకలకు అటంకం కలగకుండా ఉండాలంటే, మనవాళికి విద్యుత్ కూడా అంతే అవసరం కావున కాలనీలో ఏ ఒక్కరికి కూడా కరెంట్ కొరత ఉండకూడదు, అని ప్రభు కాలనీ కూడా వెలుతురులో వెలుగుతూ ఉండాలఅయనవిధ్యార్థినుల, ఈకార్యక్రమంలో కల్లూరుర్తి టౌన్ ప్రెసిడెంట్ చిమ్మల శ్రీకాంత్ రెడ్డి, షాన్ వాన్ కాన్, పాండురంగారెడ్డి, శ్రీనివాసరెడ్డి, రామలింగ్, కానిస్టేబుల్ బాలు, సిత్రాల శ్రీను, వెంకటయ్య, అంజనేయులు యాదవ్ , కాలనీవాసులు,తదితరులు పాల్గొన్నారు.

కేసముద్రం,మహబూబాబాద్ మండలాల ఎల్ఎఫ్ఎల్ ప్రధానోపాధ్యాయుల నూతన కమిటీ ఎన్నిక

మహబూబాబాద్, మే.24, (తరంగాలు):కేసముద్రం స్టేషన్ ఆర్బీ హైస్కూల్ నందు శనివారం నిర్వహించిన కేసముద్రం, మహబూబాబాద్ మండలాల ఎల్ ఎఫ్ ఎల్ ప్రధానోపాధ్యాయుల సమావేశంలో ఆయా మండలాల నూతన కమిటీలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కేసముద్రం మండల అధ్యక్షులుగా కళ్లెం పీరారెడ్డి, ప్రధాన కార్యదర్శిగా బానోత్ దేస్ సింగ్, ఇనుగుర్తి మండల అధ్యక్షునిగా లూనావత్ తరత్, ప్రధాన కార్యదర్శిగా గా బానోత్ పీరన్న లను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా మాతనగా ఎన్నికైన కేసముద్రం, ఇనుగుర్తి మండలాల అధ్యక్షులు కళ్లెం పీరారెడ్డి, లూనావత్ తరత్ మాట్లాడుతూ... ప్రధానోపాధ్యాయుల సమస్యల పరిష్కారం కొరకు, హాక్కులుసాధించుకునేందుకు, ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయుట కోసం మండల కమిటీలను ఏర్పాటు చేసుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో హనుమాన్, ప్రవీణ్, రత్న శేఖర్, ఎస్ పీరన్న, ఓఎక్, నెల్లూరా తదితరులు పాల్గొన్నారు.

ఆర్టిఏ కమిషనర్ పి.వీ.శ్రీనివాసరావుకు

టీజేఎఫ్ ఘన సన్మానం

ఖమ్మం జిల్లా బ్యూరో/మే 24 (తరంగాలు): సమాచార హక్కు చట్టం రాష్ట్ర కమిషనర్ పీవీ శ్రీనివాసరావు సు తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ (టీజేఎఫ్) ఖమ్మం జిల్లా జర్నలిస్టుల ఖ్యాతిని పెంచిన సన్మానించారు.ఖమ్మం వాసి పీవీ శ్రీనివాసరావుకు అర్టిఏ సమాచార హక్కు చట్టం రాష్ట్ర కమిషనర్ గా తెలంగాణ ప్రభుత్వం నియమించిన సందర్భంగా నగరంలోని ఐఎంఏ హాల్లో వారిని ఘనంగా సన్మానించి ఆత్మీయ అభినందన కార్యక్రమంలో శ్రీనివాసరావును సన్మానించరం జరిగింది.ఈ సందర్భంగా జిల్లా అర్టిక్షలు అతుకోట అదినారాయణ ప్రధాన కార్యదర్శి చిర్రా రవి మాట్లాడుతూ... సీనియర్ జర్నలిస్ట్ గా పనిచేసిన పీవీ శ్రీనివాసరావు మన ఖమ్మం వాసి కావడం సంతోషదాయకమని,విద్యార్థి దశ నుంచి అబ్రవిరసి పోరాటాలు నిర్వహించి అనంతమైన ధృఢ సంకల్పంతో ఒక్కొక్క మెట్టు ఎక్కుతూ అంచెరి మన్నునాలు పొందిన పీవీ శ్రీనివాసరావుకు అర్టిల కమిషనర్ గా ఎంపిక కావడం గర్వకారణమని అన్నారు.పైన కష్టాలికి తగిన ఫలితం లభించినట్లు అయిందని, ప్రజల శ్రేయస్సు కోసం మరింత మన్నై తేరాలని వారు ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో టీజేఎఫ్ జాతీయ నాయకులు వెన్నబోయిన సాంబశివరావు,జిల్లా ఉపాధ్యక్షులు మందలో ఉపేందర్,నవం నాగయ్య,టీఎస్ చక్రవర్తి,ఖమ్మం ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గుర్జేటి రమేష్ బాబు,కార్యదర్శి కొరకొప్పుల రాంబాబు,నగర ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్ష కార్యదర్శులు యర్లమందల జగదీష్,కిరణ్ ఆళోక్,కెమెరామెన్ అసోసియేషన్ అధ్యక్షులు నాగరాజు,జిల్లా నాయకులు బచారావు,పోశ్చేట్లయ్య పెనకాలలయ్య,ఉల్లోజు రమేష్,మూల జీవన్ రెడ్డి, ఇసంపల్లి వెంకటేశ్వర్లు,మీ. అర్జునాచారి,చల్లపెకాట శ్రీనివాస్,మందుల వెంకటేశ్వర్లు,యూనిగిరి,ప్రజా వాక్కులు వెంకటేశ్వర్లు,నరేష్,మాహాన్,పి. వి.తరిదారులు పాల్గొన్నారు.

కలెక్టరేట్ ముట్టడిని జయప్రదం చేయండి

తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు గోడిశాల వెంకన్న

కేసముద్రం, మే. 24,(తరంగాలు): కేసీకేసముద్రం, మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం రక్షణ కోసం 30వ తారీకు జరిగే కలెక్టరేట్ ముట్టడిని జయప్రదం చేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు గోడిశాల వెంకన్న పిలుపునిచ్చారు.అర్హుల పట్టిఇంటికెళ్ళి గ్రామాలలో ఉపాధి హామీ పనులు చేసే ప్రలేతాలకి వెళ్లి సమస్యలు తెలుసుకోని, అనంతరం వెంకన్న మాట్లాడుతూ సంవత్సరానికి కుటుంబానికి 200,రోజులు పనులు కల్పించి, రోజు వేతనం 600 ఇవ్వాలని,మని ప్రలేతలలో మందిపోళ్ళ సౌకర్యం, మెడికల్ కిట్లు, టెంటు సౌకర్యం కల్పించాలని, తట్టా పారాగర్రు పార,మనిషుట్టు ఇవ్వాలని, ప్రమాదవశాత్తు గాయపడి, మరణించిన వారికి బీమా సౌకర్యం కల్పించాలని, డిమాండ్లనెరవేర్చు కోవడం కోసం, కేంద్ర ప్రభుత్వం 2025 బడ్జెట్లో నిధులు కోతపెట్టిందని, ఫలితంగా ఉపాధి హామీ చట్టం నీరుగా పోతుందని, కొన్నాళ్లే తెచ్చుకున్న ఉపాధి చట్టాన్ని రక్షించుకోవడానికి 30వ తారీకు మహబూబాబాద్ జిల్లా కలెక్టరేట్ కార్యాలయం ముట్టడికి ఉపాధి పనులు చేసే కూలీలు అందరుపోరాటంలో పాల్గొనాలన్నారు.ఈ కార్యక్రమంలో రైతు సంఘం మండల అధ్యక్షుడు,గిరుగుడి జలంధర్, వ్యవసాయ కార్మికసంఘం మండల కమిటీ సభ్యులు మిట్టూరిదుపుల, వెంకన్న, మాధ్ర తోట్ల క్రీస, కరిని రాజు, పుట్ట మల్లయ్య, బిక్షం ఉపేందర్, బయ్య, అజ్జీల గోపయ్య, బాచోళ యాకుబ్, చిరుత జోగీ, లింగాల రేణుక, సింగారెని,నృత్యకు, బబ్బూరు ఉప్పలయ్య, మంత్రాల రాజు, కంచ కల్లయ్య, సింగాని కవిత, తదితరులు పాల్గొన్నారు.

లారీ డ్రైవర్ అతివేగానికి నిండు ప్రాణం బలి



నల్లబెల్లి /మే 24 /తరంగాలు: వరంగల్ జిల్లా నల్లబెల్లి మండలం రుద్రగూడెం గ్రామ శివారులో వల్లే నరసయ్య పల్లి ట్రాన్స్ పోర్టు వద్ద మధ్యాహ్నం 2: 20 నిమిషాల ప్రాంతాలో జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒకరు అక్కడికక్కడే మృతి చెందగా మరొకరు ప్రాణాలతో ఆసుపత్రిలో పోరాడుతున్నారు. వివరాలోకి వెళితే హనుమకొండ జిల్లా ఆత్మకూరు మండలం సీతారాంపురం గ్రామానికి చెందిన బూస కుమార్ (35) పెండ్లి రాజులు తమిలాల రిపునక్క వాహనం పై వరంగల్ జిల్లా నల్లబెల్లి మండలం వల్లపల్లి నరసయ్య పల్లి గ్రామంలో బంధువుల పెళ్లికి వెళ్తున్నారు. మండలంలోని రుద్రగూడెం జాతీయ రహదారి 365 పై వల్లే నరసయ్య పల్లి క్రాస్ వద్ద ద్విచక్ర వాహనాన్ని వెనుక నుండి అతివేగంగా వచ్చిన లారీ ఢీ కొట్టి తుడ్డుకు వెళ్ళింది. ఈ మరణంలో కుమార్ లారీ కింద బైక్ తో సహా ఇరుక్కొని అక్కడికక్కడే ప్రాణాలు వదిలారు. తీవ్రగాయాలు పాలైన రాజును స్థానికులు 108 వాహనంలో వరంగల్ ఎంఎంహెచ్ కు తరలించారు. రాజు పరిస్థితి విషమంగా ఉన్నట్లు సమాచారం.

ప్రతి పల్లెను అభివృద్ధి చేయడమే ఏకైక లక్ష్యం

సంక్షేమం,అభివృద్ధి జోడెద్దుల సాగుతున్న ప్రజా ప్రభుత్వ పాలన..
నిర్ణీత గడువులోపు గ్రామాలలో అంతర్గత రోడ్లు నిర్మాణ పనులు పూర్తి చేయాలి
కూసుమంచి మండలాల్లో పర్యటించి పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేసిన మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి..

పాలేరు ఆర్క్,24 మే (తరంగాలు).ప్రతి పల్లెను అభివృద్ధి చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని, ఆ లక్ష్యంతోనే పనిచేస్తున్నామని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్పష్టం చేశారు. సంక్షేమం, అభివృద్ధి జోడెద్దుల ప్రజా ప్రభుత్వ పాలన సాగుతోందని , మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు. కూసుమంచి మండలాల్లోని పోహారం, తక్కెళ్లపెరువు గ్రామాల్లో పర్యటించి పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. మండలంలోని చిన్న పోహారం నుండి కిష్టాపురం తాళ్ళపెరువు జెడ్పి రోడ్డు వరకు రూ.280 లక్షలతో బిటి రోడ్డు నిర్మాణ పనులకు మంత్రి పొంగులేటి శంకుస్థాపన చేశారు. తక్కెళ్లపెరువు గ్రామంలో సూర్యాపేట-అశ్వరావుపేట రోడ్డు నందు రూ.50 లక్షల అంచనా వ్యయంతో నిర్మించనున్న సీసీ డ్రైన్ నిర్మాణ పనులకు మంత్రి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ అర్థిక పరిస్థితి బాగా చేసుకుంటూ ప్రజలకు సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నామని అన్నారు. ప్రతి గ్రామం, మండలంలో సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తూనే, అభివృద్ధి పనులు సైతం చేపట్టామని, పేదలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నట్లు తెలిపారు. ఇందిరమ్మ ప్రభుత్వం పేదల సంక్షేమం, అభివృద్ధి లక్ష్యంగా నిస్తూ పాలన సాగిస్తున్నదని అన్నారు. ప్రభుత్వం రేషన్ కార్డు ద్వారా పేదల ఊరిని నిరుపేదలకు ఊరి నుండి నన్ను దియ్యం సరఫరా చేస్తుందని, ఇందిరమ్మ కమిటి అందించిన జాబితా ప్రకారం ఇందిరమ్మ ఇండ్లను మొదటి విడతలో నిరుపేదలకు అందిస్తున్నామని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల విషయంలో ఎక్కడా దిన్న పొరపాటు జరగదానికి పేలు లేదని మంత్రి స్పష్టం చేశారు. నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించడమే లక్ష్యంగా రాజీవ్ యువ వికాసం పథకం క్రింద యూనిట్లు ఏర్పాటుకు కృషి చేస్తున్నామని అన్నారు. నన్న పద్దకు క్వింటాలుకు 500 రూపాయల అమలు చేస్తున్నామని అన్నారు. పేదలు, నిరుద్యోగులు, మహిళలు, గ్రామీణ నిరుపేదలకు ఇచ్చిన భరోసా ప్రజారంగ చిత్తశుద్ధితో పనిచేస్తామని, ఇచ్చిన ప్రతి మాటను పేదవారికి చేర్చడానికి చర్యలు చేపట్టనున్నట్లు మంత్రి అన్నారు. మంత్రి తన పర్యటనలో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు ఇండ్ల మంజూరు పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్ అండ్ బి ఎస్ఇ యాకుబ్, సీఆర్ ఎస్ఇ వెంకట్ రెడ్డి, హౌసింగ్ పిడి భాస్కర్ శ్రీనివాస్, ఖమ్మం ఆర్డీఓ నర్సింహారావు, ఏసిపి సరిత, కూసుమంచి మండల ఇంచార్జ్ తహశీల్దార్ కరుణశ్రీ, ఎంపిడిఓ వేణుగోపాల్ రెడ్డి ప్రజా ప్రతినిధులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు

గ్రామ పాలన అధికారి పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలి

సిసిఎల్ఏ కమిషనర్ సవీన్ మిట్టల్

మహబూబాబాద్, మే.24, (తరంగాలు): సిసిఎల్ఏ కమిషనర్ సవీన్ మిట్టల్ హైదరాబాద్ నుండి గ్రామ పాలన అధికారి పరీక్షల నిర్వహణా పై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా శనివారం సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో సమీక్షతో జిల్లా కలెక్టర్లతో నుంచి జిల్లా కలెక్టర్ అద్రెజ్ కుమార్ సింగ్ రెవెన్యూ అదనపు కలెక్టర్ కె.వీరభద్రమ్మారావు, సంబంధిత అధికారులతో కలిసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా సిసిఎల్ఏ కమిషనర్ సవీన్ మిట్టల్ మాట్లాడుతూ, మే 25న జరిగిన నాడు ఉదయం 10 30 నుంచి మధ్యాహ్నం 1.30 వరకు జరిగే గ్రామ పాలన అధికారి వరీక్షలకు 10,954 పోస్టులకు గాను 5,047 మంది అర్హులు పరీక్షలు రాయనున్నారని, పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలని, జిల్లాలో నోడల్ అధికారి అర్హుల్లుంటే అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని అన్నారు. వరీక్ష కేంద్రాలకు ఉదయం 8 గంటల వరకు అబ్యాలు వత్తాలను, 9.20 గంటల వరకు ప్రశ్న పత్రాలను తరలించాలని అన్నారు. వరీక్షలు ముగిసిన తర్వాత జవాబు పత్రాలను సరగ్గ సీల్ చేసి జేఎన్టీయూహెచ్ కు అందించాలని, ఉపయోగించిని జవాబు పత్రాలను కూడా తప్పనిసరిగా పరీక్ష కేంద్రాల నుంచి సీకరించాలని అన్నారు. పరీక్ష కేంద్రాల వద్ద సీటింగ్ అరేంజ్మెంట్స్ పక్కాగా ఉండాలని, అభ్యర్థులకు అవసరమైన త్రాగు నీరు, నిరంతరాయంగా విద్యుత్ సరఫరా వంటి నదుపాయాలు కల్పించాలని అన్నారు .పరీక్షా కేంద్రాల వద్ద అవసరమైన మేర ఇన్విజిలేటర్లే నియమించాలని,అభ్యర్థులు ఏ విధమైన ఎలక్ట్రానిక్ మరియు వాచీలు తీసుకురావద్దని అన్నారు. వరీక్ష కేంద్రాల వద్ద ఫ్లస్ ఎయిర్ కిట్, ఓఆర్ఎస్ ప్యాకెట్ తో మెడికల్ టీం ఏర్పాటు చేయాలని, పరిసర ప్రాంతాల్లో పారిశుద్ధ్య నిర్వహణ చర్యలు తీసుకోవాలని, వరీక్ష కేంద్రాల రూట్ లలో బస్సు నడపాలని అన్నారు. వరీక్షా కేంద్రాల దుబ్బా పక్కల జిరాక్స్ షాపులు మూసి వేయాలని, 144 సెక్షన్ అమలు చేయాలని అన్నారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ అద్రెజ్ కుమార్ సింగ్ మాట్లాడుతూ జిల్లాలో గ్రామ పాలన అధికారుల పరీక్షకు జిల్లా నుండి (152) మంది అభ్యర్థులు వరీక్షలకు హాజరవుతున్నారని, వరీక్షల నిర్వహణకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని వివరించారు.ఈ సమావేశంలో జిల్లా నిర్వాహక అధికారి డాక్టర్ ఎ. రవీందర్ రెడ్డి, కలెక్టరేట్ ఏ.ఓ.పవన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఖమ్మం సర్దార్ పటేల్ స్టేడియాన్ని సందర్శించిన ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డి

ఖమ్మం జిల్లా బ్యూరో/మే 24(తరంగాలు): నగరంలోని సర్దార్ పటేల్ స్టేడియాన్ని ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామ సహాయం రఘురాం రెడ్డి శనివారం సాయంత్రం సందర్శించారు. కొత్తగా నిర్మాణం చేపట్టిన సింథటిక్ ట్రాక్ పనులను పరిశీలించారు. అందుకు సంబంధించిన మ్యాప్ ను చూసి.. రూ. 8.5 కోట్లతో చేపడుతున్న ఈ ట్రాక్ నిర్మాణ వ్యయాన్ని ఇంకా తగ్గించే అవకాశాలు ఉంటాయని అన్నారు. ఇందుకు సంబంధించి.. జిల్లా క్రీడల అధికారి శుంబరాయ సునీల్ రెడ్డి కి పలు సూచనలు చేశారు. ట్రాక్ వెంట తగ్గించాల్సిన పనుల గురించి ఎంపీ వివరించారు. కచ్చితంగా నూనచలు పాటిస్తామని.. అధికారులు అన్నారు.అథ్లెటిక్స్,జిమ్,క్రికెట్,స్విమ్మింగ్ పూల్,షటిల్,టేబుల్ టెన్నిస్,బ్యాడ్మింటన్ ఇండోర్ స్టేడియం క్రీడాకారులతో మాట్లాడి ఉత్సాహం నింపారు.సర్దార్ పటేల్ స్టేడియంలోని అథ్లెటిక్ క్రీడాకారులతో ఎంపీ రామ సహాయం రఘురాం రెడ్డి మాట్లాడారు. అప్పట్లో సరైన ట్రాక్ లేక రన్నింగ్ ప్రాక్టీస్ కోసంకు పడిన ఇబ్బందులను వివరించారు.తాను జాతీయస్థాయిలో రన్నింగ్ రేస్ లో పాల్గొన్నానని అన్నారు. క్రికెట్ నెట్ లో ప్రాక్టీస్ చేస్తున్న ప్లేయర్ వద్దకు వెళ్లి.. బాగా ఆడాలని సూచించారు. ఈ సందర్భంగా చప్పట్లు కొడుతూ ఘన స్వాగతం పలికారు.ఖమ్మ క్రీడా శిబిరాన్ని సందర్శించగా.. తమ ప్రతిభ పాటవాలను వారు ప్రదర్శించగా.. ఎంపీ



అభినందించారు. షటిల్, టెన్నిస్ క్రీడాకారులతో మాట్లాడి.. మరింతగా రాణించాలని సూచించారు. బ్యాడ్మింటన్ ఇండోర్ స్టేడియాన్ని సందర్శించి.. కాసేపు గేమ్ అడి ఉత్సాహపరిచారు. బాస్కెట్ బాల్ క్రీడాకారుల్లో జోష్ నింపారు.వాకర్లకు సౌకర్యాలు కల్పిస్తాం ఎసిఆర్ అండ్ టీఓఎన్జీ కళాశాల మైదానంలో.. వాకర్లకు ఖమ్మం ఎంపీ రామ సహాయం రఘురాంరెడ్డి కలుసుకున్నారు.వారితో పాటు వాకింగ్ చేసి..సమస్యలు తెలుసుకున్నారు.విద్యుత్ లైన్ ఏర్పాటు చేయాల్సిందిగా.. అవసరమైన చోట స్తంభాలు రేయాల్సిందిగా కోరగా.. కచ్చితంగా త్వరలోనే ఇవన్నీ ఏర్పాటు చేయిస్తామని ఎంపీ రఘురాంరెడ్డి తదితరులు కృతజ్ఞతలు తెలిపారు.

భూ భారతి చట్టంతో ప్రజల భూ సమస్యలు పరిష్కారం

మీడియా సమావేశంలోమంత్రి పొంగులేటి,కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

ఖమ్మం జిల్లా బ్యూరో/మే 24 (తరంగాలు): భూభారతి భూ భారతి,ఇందిరమ్మ ఇండ్లు అంశాలను ప్రతిష్టాత్మకంగా తీసుకొని, ప్రజల సమస్యల పరిష్కారం దిశగా చర్యలు చేపడుతుంది రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. గురువారం ఖమ్మం కలెక్టరేట్ సమావేశ మందిరంలో మంత్రి, జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తో కలిసి పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ,భరత్ చంద్రారెడ్డి ప్రజాక్షేత్ర చేసి,ప్రజలు మెచ్చే విధంగా భూ భారతి చట్టాన్ని తెచ్చామన్నారు. చట్టం విధి విధానాలపై ప్రజలకే అవగాహన కు మండల కేంద్రాలలో అవగాహన సదస్సులు చేపట్టామ,రాష్ట్రంలోని 33 జిల్లాలకు గాను 29 జిల్లాలో ప్రత్యక్షంగా తాను పర్యటించినట్లు తెలిపారు. ఏ ప్రాంతం, ఏ ప్రాంతానికి వెళ్లిన ప్రజలు భరణతో ఎన్ని ఇబ్బందులు పడ్డారో చూశారని అన్నారు.అన్ని ప్రాంతాల ప్రజలు, ఆసాములు భూ భారతి చట్టంపై సంతోషం వెలిబుచ్చారన్నారు. అన్ని జిల్లాల కలెక్టర్ల నుండి ఫీడ్ బ్యాక్ తీసుకున్నామన్నారు.జిల్లాలోని నేలకొండపల్లి మండలాన్ని పైలట్ మండలంగా ఎంపిక చేసి,అన్ని గ్రామాల్లో రెవెన్యూ సదస్సులు నిర్వహించి,దాదాపు 3200 దరఖాస్తులు స్వీకరించామన్నారు.దరఖాస్తుల్లో 50 శాతానికి పైగా సాదా బైనామ కి సంబంధించి ఉన్నాయి,కోర్ట్ లో సాదా బైనామ కి సంబంధించి కేసు వెకేట్ కాగానే పరిష్కారానికి చర్యలు చేపడతామన్నారు. ఆగస్ట్ 2 నాటికి మొదటి విడత పైలట్ మండలాల లో సమస్యలు,రెండో విడత 28 మండలాల్లో సత్వర పరిష్కార సమస్యలన్ని పరిష్కరిస్తామన్నారు.సాగుయోగ్యమైన అసైన్డ్ భూముల్లో ఉన్న కరు సేదారికి పట్టాలు ఇస్తామన్నారు.ఆగస్ట్ 3 నుండి 20 వరకు భూ భారతిలంద్వారా రెవెన్యూ సమస్యలు పరిష్కారంచేందుకు అధికార యంత్రాంగం గ్రామాలకు వస్తుందన్నారు. ప్రతి భూ సమస్య పరిష్కారానికి అధికారులు చిత్తశుద్ధి తో పనిచేస్తారన్నారు.రాష్ట్ర వ్యాప్తంగా మొదటి విడతలో 4.50 లక్షల ఇందిరమ్మ ఇళ్లను ప్రభుత్వం పేదలకికి ఇస్తుందని మంత్రి తెలిపారు. అందులో 1.95 లక్షల లబ్ధిదారులను ఇప్పటికే పైలట్ చేశామన్నారు. మిగతా 2.55 లక్షల లబ్ధిదారులను ఈ నెలాఖరుకు పైలట్ చేస్తామన్నారు. రాష్ట్రంలోని 9800 చెరువు, చెరువు ఉపకలాల కుటుంబాలన్నింటికి పూర్తిగా ఇందిరమ్మ ఇండ్లను అందజేస్తామన్నారు. బలీదేవి ప్రాంతాల్లోని గిరిజనులకు అదనంగా మరో 10 వేల ఇండ్లు ఇస్తామన్నారు.పైలట్ గా ప్రతి మండలం నుండి ఒక్కో గ్రామాన్ని ఎంపిక చేసి,8 వేల ఇండ్లు నిర్మాణాలు జరుగుతున్నట్లు తెలిపారు.ఇందుకు ప్రారంభించిన వారికి మొదటి విడత పేమేంట్ అందజేశామన్నారు. ప్రతి సోమవారం పేమేంట్ చేపడుతున్నట్లు తెలిపారు.ఆగస్ట్ 2 న కనీసం చేయి ఇండ్లు నిర్మాణం పూర్తి చేసి,ప్రారంభోత్సవం చేయదానికి సర్పలు పేమేంట్ చేయబడుతున్నట్లు తెలిపారు. రాబోయే 3-4 సంవత్సరాల్లో 20 లక్షల ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి ప్రణాళికలు సిద్ధం చేశామన్నారు. అర్హులైన ప్రతి పేదవానికి ఇందిరమ్మ ఇళ్ళు ఇస్తామన్నారు.లైసెన్స్ సర్వేయర్లకు సోలిఫికేషన్ ఇస్తే,రాష్ట్ర వ్యాప్తంగా 10 వేలకు పైగా దరఖాస్తులు వచ్చాయన్నారు.50 వసిదిన్నో వీరికి శిక్షణ ఇచ్చి, అనంతరం పరీక్ష పెట్టి,ఉత్తీర్ణత పొందిన వారిని లైసెన్స్ సర్వేయర్ గా గుర్తిస్తామన్నారు.ఖమ్మం జిల్లాలో 458 లైసెన్స్ సర్వేయర్ కి దరఖాస్తు చేశారన్నారు.ఇకర రాష్ట్రాల్లో అర్హులున్న చోట,నిరుద్యోగ యువతకు ప్రతి నెల ఆదాయం వచ్చే విధంగా కార్యాచరణ చేస్తామన్నారు.ప్రతి రెవెన్యూ గ్రామానికి ఒక రెవెన్యూ అధికారిని నియమిస్తామని మంత్రి తెలిపారు.గతంలో ఏజార్స్ ఎలాన్ పనిచేసిన వారి నుండి అన్నవు తీసుకొని,వారికి ఈ నెల 27వ పరీక్ష నిర్వహించి,ఉత్తీర్ణత పొందిన వారిని గ్రామ రెవెన్యూ అధికారిగా నియమిస్తామన్నారు.గాబ్జ అర్హత పరిస్థితి బాగోగేకున్నా, వచ్చిన ఆదాయంతో అన్నులు కలుపుకొని, అభివృద్ధి, సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామన్నారు. కాస్త ఆలస్యమైన ఇచ్చిన మాట ప్రకారం ప్రతి హామీని అమలు చేస్తామని మంత్రి తెలిపారు.

ప్రజా ప్రభుత్వంలో.....

విద్యా రంగానికి పెద్దపీట

జూనియర్ కళాశాల భవన నిర్మాణానికి భూమిపూజ చేసిన ఎమ్మెల్యే కేశర్ నాగరాజు

వరంగల్ ప్రతినిధి, మే 24,తరంగాలు: ప్రజా ప్రభుత్వంలో విద్యా రంగానికి పెద్దపీట విద్యారంగానికి పెద్ద పీట చేస్తున్నట్లు వర్ధన్నపేట ఎమ్మెల్యే కేశర్ నాగరాజు అన్నారు. శనివారం వర్ధన్నపేట మున్సిపల్ పరిధిలోని ఎన్.వి.ఎ.ఆర్.ఎన్.ఆర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సుమారు 14.45 కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించబోతున్న నూతన భవనానికి వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే, విజ్ఞాన బిఎన్ అధికారి కేశర్ నాగరాజు భూమిపూజ చేశారు.తొలుత ఎమ్మెల్యే నాగరాజు కు కళాశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, నాయుకులు పుష్పగుచ్చం అందజేసి ఆలవాలతో సత్కరించి ప్రసంగించారు.అనంతరం ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ విద్యారంగం అభివృద్ధికి మరో ముందడుగుగా వర్ధన్నపేట మున్సిపల్ పట్టణంలో నూతనంగా నిర్మించనున్న కళాశాల భవనానికి శాసనసభ్యులు కే ఆర్ నాగరాజు శనివారం రోజున శంకుస్థాపన చేశారు.కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో విద్యార్థులకు మెరుగైన వసతులు కల్పించి, విద్యారంగ అభివృద్ధికి మరింత ఉతమిచ్చేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కృషి చేస్తున్నారని ఎమ్మెల్యే కొనియాడారు.విద్యారంగాన్ని అభివృద్ధి పరిచేందుకు తమ ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తోందని,అందులో భాగంగానే ఈ నూతన కళాశాల భవన నిర్మాణం చేపడుతున్నామని తెలిపారు. "నాణ్యమైన విద్య అందరికీ అందుబాటులో ఉండాలని, ఈ నూతన భవనం విద్యార్థులకు ఆధునిక సౌకర్యాలతో కూడిన ఆహ్లాద వాతావరణాన్ని అందిస్తుందని తెలిపారు. 14.45 కోట్ల రూపాయల అంచనా వ్యయంతో నిర్మించనున్న ఈ భవనంలో తరగతి గదుల సంఖ్య, ప్రయోగశాలలు, గ్రంథాలయం వంటి సౌకర్యాలు ఉంటాయని వివరించారు.నూతన భవనం తొందరగా పూర్తి చేసి విద్యార్థులకు అందుబాటులోకి తేవాలని, ఈ నిర్మాణం పూర్తయితే విద్యార్థులకు మరిన్ని మెరుగైన విద్యా అవకాశాలు లభిస్తాయి అని అన్నారు.ఈ కార్యక్రమంలో టీపీసీసీ లీగల్ సెల్ వైస్ ఛైర్మెన్ నిమ్మాల శేఖర్ రావు, పట్టణ అధ్యక్షులు మైస నరేష్,మండల అధ్యక్షులు ఎర్రు సత్యనారాయణ,జిల్లా నాయుకులు పోశాల వెంకన్న గౌడ్,సమ్మెట సురేష్, వర్ధన్నపేట మండల యూత్ అధ్యక్షులు పత్రి భాను ప్రసాద్, ఉపాధ్యక్షులు కుల్ల యాకాంతం,పులి శ్రీనివాస్, కళాశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

గీత కార్మికుడికి తీవ్ర గాయాలు

వర్ధన్నపేట ప్రతినిధి,మే 24,తరంగాలు: వర్ధన్నపేట మండలం నెన్నారం గ్రామంలో పంజాల రాజు (30) అను గీత కార్మికుడు తాటి చెట్టు పై నుండి జారి పడటంతో తీవ్ర గాయాలయ్యాయి.తాటి చెట్టు నుండి జారి కింద పడిన రాజు సు గుర్తించిన తోటి గీత కార్మికులు హుటాహుటిన వరంగల్లోని ఎంజీఎం ఆస్పత్రికి తరలించారు.ఎంజీఎంలో ప్రభుత్వ చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం వరంగల్ లోని ఒక ప్రైవేట్ ఆసుపత్రికి చికిత్స నిమిత్తం కుటుంబ సభ్యులు తరలించారు.గీత కార్మికుడి భార్య స్వప్నవ్రి సొంతూరు నెన్నారం కాగా పంజాల రాజుది స్వప్నలం తొగారూరు మండలం గుర్తూర్ గ్రామం. పంజాల రాజు స్వప్న దంపతులు నెన్నారంలో నివాసం ఉంటూ కుటుంబ్రతి తాటి చెట్టు ఎక్కుతూ జీవనం సాగిస్తున్నారు. అదే క్రమంలో శనివారం సాయంత్రం తాటి వనంలోకి వెళ్లి తాటిచెట్టు ఎక్కినాక ప్రమాదవశాత్తు కాలుజారి కింద పడిపోయారు.గీత కార్మికుడికి రమ్యశ్రీ(11), వినాలో గౌడ్ (9) ఇద్దరు పిల్లలు ఉన్నారు.

ఘనంగా టిపిసిసి చీఫ్ మహేష్ కుమార్ గౌడ్

జన్మదిన వేడుకలు

కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే కేశర్ నాగరాజు

వర్ధన్నపేట ప్రతినిధి, మే 24,తరంగాలు: వర్ధన్నపేట ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో టిపిసిసి చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు.తెలంగాణ కాంగ్రెస్ ప్రదేశ్ కమిటీ అధ్యక్షులు,ఎమ్మెల్సీ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ 59వ జన్మదిన సందర్భంగా వర్ధన్నపేట పట్టణ కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం నందు ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలతో కలిసి వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే విజ్ఞాత బిఎన్ అధికారి కేశర్ నాగరాజు కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ అధికార ప్రతినిధి నిమ్మగి శేఖర్ రావు, పట్టణ అధ్యక్షుడు మైస నరేష్,మండలపార్టీ అధ్యక్షుడు ఎర్రు సత్యనారాయణ,మున్సిపల్ మాజీ కౌన్సిలర్స్ సుధీర్,రవీందర్,పార్టీ సీనియర్ నాయకులు పోశాల వెంకన్న గౌడ్,బాబు,అళ్ళర్,ఎన్.సి సెల్రా మండల అధ్యక్షుడు మల్లెపాక సమ్మయ్య,యూత్ అధ్యక్షుడు పత్రి భానుప్రసాద్,ఉపాధ్యక్షుడు కుల్ల యాకాంతం,ప్రజా ప్రతినిధులు మాజీ ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, కాలనీ వాసులు, మహిళలు పెద్ద ఎత్తున తదితరులు పాల్గొన్నారు.

గ్లోబల్ ప్రచారానికి

బ్రాండ్ అంబాసిడర్ కేటీర్

టిపిసిసి గీతసెల్ సెక్రటరీ రావుల వెంకట రమేష్ గౌడ్

వరంగల్ ప్రతినిధి, మే 24,తరంగాలు : గ్లోబల్ ప్రచారం రేయిదులో కేటీఆర్ ను మించిన వారు లేరని ఆయనకు గ్లోబల్ అవార్డు ఇవ్వాలని టిపిసిసి గీత సెల్ సెక్రటరీ రావుల వెంకట రమేష్ గౌడ్ ఎద్దేవా చేశారు. అంధ్రపు పునారులపై టిఆర్ఎస్ నడుస్తుందని దుయ్యబట్టారు. జాతీయరంలో కమిషన్ తీసుకున్నవుర్లు లేని భయం కమిషన్ ముందుకు రావడానికి భయం ఎందుకని ప్రశ్నించారు. తన చెల్లి కవిత రాసిన లెటర్ తో కేటీఆర్ చిన్న మెదడు చికికిపోయిందని అందుకే సీఎం రేవంత్ రెడ్డి పై కేటీఆర్ ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్నారన్నారు. జకనైన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పై అంధ్రపు ప్రచారాన్ని మానుకోవాలని హితువు పలికారు.టిఆర్ఎస్ పతనం కావడానికి కేటీఆర్ కారణమని తన అహంకారాన్ని జకనైనా మార్చుకోవాలి లేకుంటే ప్రజలు తిరగబడే రోజు వస్తుందని వెంకట రమేష్ గౌడ్ హెచ్చరించారు.

ఈ నెల 26 నుండి సర్వేయర్లకు శిక్షణ తరగతులు

వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

వరంగల్ ప్రతినిధి: 24 మే, తరంగాలు: భూభారతి చట్టంలో రిజిస్ట్రేషన్ ప్రక్రియకు భూమి సర్వే చేయడం కోసం ప్రైవేటు సర్వేయర్లుగా ఎంపికైన వారికి ఈనెల 26 నుండి జూలై 26 వరకు శిక్షణ తరగతులు నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వరంగల్ రేలాయిపేట లోని సికిఎం కళాశాలలోని 315 లైసెన్స్ సర్వేయర్లు అభ్యర్థులకు 50 రోజుల పని దినాలలో శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ శిక్షణలో భాగంగా అభ్యర్థులకు ఉదయం 9 గంటలకు క్షేత్రస్థాయిలో శిక్షణ మరియు 10 గంటల నుండి సాయంత్రం ఐదు గంటల వరకు ఇయిరీ మరియు ప్రాక్టికల్ శిక్షణ నిర్వహించడం జరుగుతుందన్నారు.కాపున ఎంపికైన సర్వేయర్లు శిక్షణ తరగతులకు హాజరై భూభారతి చట్టంలో సంపూర్ణ అవగాహన పొందాలని కలెక్టర్ తెలిపారు.

విజయ డైరీ పాలు -పాల పదార్థాలను ప్రారంభించిన

వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య

వరంగల్ ప్రతినిధి, మే 24,తరంగాలు : విజయ డెయిరీ యొక్క ప్రధాన కార్యాలయం ప్రతి ఇంటికి స్వచ్ఛమైన పాలు అందించడమేనని వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య అన్నారు. వరంగల్ లోని విజయ డైరీ ప్రధాన కార్యాలయంలో ఏర్పాటుచేసిన తెలంగాణ రాష్ట్రంలోని పాడి పరిశ్రమ అభివృద్ధి సహకార సమాఖ్య లిమిటెడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన విజయ డైరీ పాలు - పాల పదార్థాల నూతన ఉత్పత్తుల ప్రారంభోత్సవ కార్యక్రమానికి వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ముందుగా విజయ డైరీ నూతన పాల పదార్థాలను ఎంపీ ప్రారంభించారు. ఈ సందర్భంగా పిల్లాలు చేసిన సహనేతలంలో మాట్లాడుతూ..... సహకార రంగంలో కూడా మెరుగైన సేవలు అందించేందుకు కేంద్రంతో అసంసంధానం చేసే రీతిలో తాను పోరవ తీసుకుంటున్నట్లు ఎంపీ వివరించారు. వరంగల్ లో విజయ డైరీ కొత్త ప్లాంట్ ఏర్పాటు కృషి చేస్తానని అన్నారు. రాష్ట్రంలో రైతే రాజు అని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తన్నలోనే లోటు బడ్జెట్ అగుగుపుంది అని సమన్వయం తీసుకుంటని అని వెల్లడించారు. ప్రస్తుతం విజయ డైరీ నూతన ఉత్పత్తుల సాహసాన్ని ప్రజలు విరివిగానిలుకుని విధంగా ఉన్నాయన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ డెయిరీ లెజనేమ్మెంట్ బోర్డుకి డైరెక్టర్ గుత్తా అమిరెడ్డి, జనరల్ మేనేజర్ మల్లయ్య, మధుసూదన్, విజయ డైరీ డిప్యూటీ డైరెక్టర్ ప్రవుణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా టీపీసీసీ చీఫ్
జన్మదిన వేడుకలు

కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులో మల్లికార్జున స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు

కేక్ కటింగ్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన ఐనవోలు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సమ్మెట మహేందర్ గౌడ్

ఐనవోలు, మే 24,తరంగాలు: తెలంగాణ రాష్ట్ర టీపీసీసీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ జన్మదిన వేడుకలు ఐనవోలు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు.వర్ధన్నపేట శాసనసభ్యులు కేడర్ నాగరాజు ఆదేశాల మేరకు ఐనవోలు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సమ్మెట మహేందర్ గౌడ్ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర శాసన మండలి సభ్యులు, తెలంగాణ రాష్ట్ర టీపీసీసీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ జన్మదిన సందర్భంగా ఐనవోలు మండలంలో గల శ్రీ మల్లికార్జున స్వామి ఆలయంలో మహేష్ కుమార్ గౌడ్ కి ఆయుష,ఆరోగ్యం, నిత్యం ప్రజలలో మమేకమై రాష్ట్ర ప్రజా ప్రయోజనాల కోసం నేన చేసే నాయకత్వం ప్రతిష్ఠ మరింత దేవుడు అనుగ్రహించాలని ప్రధాన అర్చకులచే ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఐనవోలు మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు , ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, అయా గ్రామాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, ఎస్సీ సెల్,టీసీ సెల్ ,మైనార్టీ సెల్, మహిళా కాంగ్రెస్ పార్టీ నాయకురాలు తదితరులు పాల్గొన్నారు.

జీపీవో పరీక్షల నిర్వహణకు అన్ని ఏర్పాట్లు పూర్తి

వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

వరంగల్ ప్రతినిధి 24 మే,తరంగాలు: గ్రామపాలన అధికారులు(జీపీవో)పరీక్ష నిర్వహణకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అధికారులను తెలిపారు. వరంగల్ లోని ఇన్సైడియ ఆనియర్ కళాశాల పరీక్ష కేంద్రంలో 198 మంది అభ్యర్థులు పరీక్షలు రాయనున్నట్లు తెలిపారు. శనివారం సినివోలిచ కమిషనర్ సవీన్ మిట్టల్ హైదరాబాద్ నుంచి గ్రామ పాలన అధికారి పరీక్షల నిర్వహణ పై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్లే నుంచి జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద పాల్గొన్నారు.ఈ సందర్భంగా సినివోలిచ కమిషనర్ సవీన్ మిట్టల్ మాట్లాడుతూ, మే 25న ఆదివారం ఉదయం 10 30 నుంచి మధ్యాన్నం 1.30 వరకు జరిగే గ్రామ పాలన అధికారి పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని, జిల్లాలో నోడల్ అధికారి అధ్యర్యంలో అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని అన్నారు. పరీక్ష కేంద్రాలకు ఉదయం 8 గంటల వరకు అనుమతి పత్రాలను, 9.20 గంటల వరకు ప్రశ్న పత్రాలను తరలించాలని అన్నారు. పరీక్షలు ముగిసిన తర్వాత జవాబు పత్రాలను సరిగ్గా సీల్ చేసి జీఓఎమ్మెటీఆర్ కు అందించాలని, ఉపయోగించని జవాబు పత్రాలను కూడా తప్పనిసరిగా పరీక్ష కేంద్రాల నుంచి సేకరించాలని అన్నారు. పరీక్ష కేంద్రాల వద్ద సీటింగ్ అరేంజ్మెంట్స్ పక్కాగా ఉండాలని, అభ్యర్థులకు అవసరమైన త్రాగు నీరు, నిరంతరాయంగా విద్యుత్ సరఫరా వంటి సదుపాయాలు కల్పించాలని అన్నారు.పరీక్ష కేంద్రాల వద్ద అవసరమైన మేర ఇన్విజిలేటర్ నియమించాలని,అభ్యర్థులు ఏ విధమైన ఎలక్ట్రానిక్ మరియు వాచీలు తీసుకురావద్దని అన్నారు. పరీక్ష కేంద్రాల వద్ద ఫస్ట్ ఎయిడ్ కిట్, ఓఆర్ఎస్ ప్యాకెట్లు తో మెడికల్ టీం ఏర్పాటు చేయాలని, పరిసర ప్రాంతాల్లో పారిశుద్ధ్య నిర్వహణ చర్యలు తీసుకోవాలని, పరీక్ష కేంద్రాల రూట్ లలో బస్సు నడపాలని అన్నారు. పరీక్ష కేంద్రాల చుట్టూ పక్కల జిరాక్స్ షాపులు మూసి వేయాలని, 144 సెక్షన్ అమలు చేయాలని అన్నారు.ఈ సమావేశంలో వరంగల్ మండి ఆదనపు కలెక్టర్ సంధ్యారాణి,డిఆర్ఓ విజయలక్ష్మి,ఏసీపీ నిట్ట ప్రసాద్,సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.



ఉపాధ్యాయుల చేతుల్లోనే విద్యార్థుల భవిష్యత్

మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా విద్యార్థులను సిద్ధం చేయాలి. విద్యుత్తో పాటు విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య

వరంగల్ ప్రతినిధి, మే 24,తరంగాలు :ఉపాధ్యాయుల చేతుల్లోనే విద్యార్థుల భవిష్యత్ ఉంటుందని వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య అన్నారు. భీమారం స్మార్ట్ స్టాడ్ ఇంటర్ నేషనల్ స్కూల్లో ఏర్పాటు చేసిన ప్రభుత్వ ఉన్నత పాఠశాలల ఉపాధ్యాయుల శిక్షణ ముగింపు కార్యక్రమానికి వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశ కార్యక్రమంలో ఎంపీ మాట్లాడుతూ ఉపాధ్యాయుడు నిత్య విద్యార్థి అని,తాను నేర్చుకుంటూ విద్యాబోధన చేసినప్పుడే విద్యార్థులలో గుణాత్మకమైన మార్పు సాధించవచ్చునన్నారు. మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా విద్యార్థులను సిద్ధం చేయాలన్నారు.సమాజ స్థావరతో విద్యార్థులను ఉత్తమమైన,ఆదర్శనీయమైన విద్యార్థులుగా సిద్ధం చేయాలని సూచించారు. ఉపాధ్యాయులు ఉత్తమ విద్యార్థులను తయారు చేయగలుగుతారని, సామర్థ్యాల పెంపుకై నిర్వహిస్తున్న శిక్షణ కార్యక్రమాన్ని ప్రతి ఉపాధ్యాయుడు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న శిక్షణ కార్యక్రమాలు, సూతన విషయాలను తెలియజేస్తాయని, ప్రతి ఉపాధ్యాయుడు శిక్షణలో అందిస్తున్న అంశాలను పాఠశాల స్థాయికి తీసుకెళ్లి విద్యార్థులో ఆశించిన మార్పుల సాధన లక్ష్యంగా పని చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్ జె డి సత్యనారాయణ రెడ్డి హన్మకొండ డిఇఓ వాసంతి, ఎసిపి సైదులు, కోఆప్షన్సభ్యులు శ్రీనివాస్, సుదర్శన్, డిప్టికి రిసోర్స్ పర్సన్స్, ప్రిన్సిపల్స్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా టిపిసిసి అధ్యక్షులు
మహేష్ కుమార్ గౌడ్ జన్మదిన వేడుకలు

మహా అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించిన రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు గోపాల సవీన్ రాజ్

వరంగల్ ప్రతినిధి, మే 24,తరంగాలు :కొండా దంపతులు ఆదేశాల మేరకు కొండా దంపతుల నాయకత్వంలో టిపిసిసి అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ జన్మదిన సందర్భంగా వరంగల్ రౌరస్టాల్ భారీ కేక్ కట్ చేసి అనంతరం మహా అన్నదాన కార్యక్రమాన్ని రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు గోపాల సవీన్ రాజ్ ప్రారంభించారు.ఈ సందర్భంగా గోపాల్ సవీన్ రాజ్ మాట్లాడుతూ కొండా దంపతుల ఆదేశం మేరకు టిపిసిసి అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ జన్మదిన వేడుకలను వరంగల్ తూర్పు నియోజకవర్గం లో వాడవాడలా కేక్ కటింగ్ కార్యక్రమం హాస్పిటల్స్ లో రోగులకు పండ్ల పంపిణీ కార్యక్రమం మహా అన్నదాన కార్యక్రమం మహేష్ గౌడ్ పేరు మీద దేవాలయాల్లో పూజా కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు.మహేష్ కుమార్ గౌడ్ మరెన్నో పదవులు అధిరోహించాలని ఆ భగవంతుని ప్రార్థిస్తున్నట్లు తెలిపారు. కొండా దంపతుల నాయకత్వంలో మహేష్ కుమార్ గౌడ్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి కార్యదర్శి మీసాల ప్రకాశ్, కొత్తపెల్లి శ్రీనివాస్,మాజీ కార్పొరేటర్లు జారతి రమేష్, కత్తెరపల్లి వేణుగోపాల్, కురివిళ్ళ సంపత్,మల్లు ప్రమేష్,చిట్టి మల్లు రమేష్,శాసం పున్నం,కార్పొరేటర్లు కావేటి

జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి కార్యదర్శి మీసాల ప్రకాశ్, కొత్తపెల్లి శ్రీనివాస్,మాజీ కార్పొరేటర్లు జారతి రమేష్, కత్తెరపల్లి వేణుగోపాల్, కురివిళ్ళ సంపత్,మల్లు ప్రమేష్,చిట్టి మల్లు రమేష్,శాసం పున్నం,కార్పొరేటర్లు కావేటి కవిత, ముప్పుమల అరుణ, సుధాకర్,ఖైరతీయాన ఉమా దామోదర్ యాదవ్, భోగి సువర్ధనరెడ్డి, మాజీ కార్పొరేటర్లు ఎండి యాకుబ్ పాషా,శాసాని శ్రీనివాస్, కాంగ్రెస్ నాయకులు కత్తెరపల్లి శ్రీధర్, షేర్ల కిషోర్,సందెల లాజర్,తదితరులు పాల్గొన్నారు.

ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను పరిశీలించిన

డిప్యూటీ మాస్ మీడియా అధికారి ఈదురు అనిల్ కుమార్





వరంగల్ ప్రతినిధి, మే 24,తరంగాలు : జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి సాంబశివరావు ఆదేశాల మేరకు డిప్యూటీ మాస్ మీడియా అధికారి ఈదురు అనిల్ కుమార్ వట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం దేవాయిపేట, కీర్తి నగర్లలో నిర్వహిస్తున్న స్పెషల్ క్యాంప్ ఆఫ్ ఇమ్యునైజేషన్ సెషన్స్ వర్యక్షిస్తిందారు.అనంతరం వట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం దేవాయిపేట్ మునిసిపాలిటీ పిన్నాయిపి నిర్వహిస్తున్న ఆరోగ్య పరీక్షలపై అవగాహన కల్పించారు. సాధారణంగా ఎంచాలాలలో చర్మ వ్యాధులు సీజ్ వరేచనాలు, బంక వరేచనాలు, సన్ స్ట్రోక్ మొదలగు వ్యాధులు వస్తాయని తెలిపారు.30 సంవత్సరాలు పైబడిన వారంతా అనంత్రమిత వ్యాధులకు పరీక్షలు చేయించుకొని డాక్టర్ సలహా ప్రకారం క్రమం తప్పకుండా చికిత్సలు తీసుకున్నట్లయితే వ్యాధులు సదుపయోగ్య అవకాశం ఉంటుంది .అలాగే సంక్రమిత వ్యాధులు వచ్చినట్లయితే వెంటనే డాక్టర్ సలహా ప్రకారం చికిత్సలు తీసుకోవాలని కోరారు. వట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం కీర్తి నగర్ కు దగ్గరలో ఉన్న ఇబుక బల్డీల వరకు వెళ్లి వ్యాక్సినేషన్ సెషన్ను పరిశీలించి, అనంతరం ఇమ్యునైజేషన్ వ్యాక్సిన్లు తీసుకోవడం వలన కళ్ళు, పోలియో, కామెర్లు,కంటనర్స్, కోరింత దగ్గు, ధనుర్వాతము,కామెర్లు, మెదడువాపు, న్యుమోనియా ,మీజిల్స్, రూబెల్లా, జ్వరము, శ్వాసకోశ సంబంధిత వ్యాధులు, తీవ్ర సీజ్ వరేచనాలు, కడుపునొప్పి, అంతర్వ నివారణ మొదలగు వ్యాధులు రాకుండా ఉంటాయని వివరించారు.అప్పుడే పుట్టిన బిడ్డ నుండి 16 సంవత్సరాల వయసు వచ్చువరకు వయసుకు తగ్గట్టుగా వ్యాధి నిరోధక టీకాలు ఇప్పించి బిడ్డకు ఎలాంటి వ్యాధులకు గురి కాకుండా రోగాలని రోగాలు. ప్రజలు కూడా ఈ వ్యాధి నిరోధక టీకాలపై అవగాహన కలిగి తమ బిడ్డల ఆరోగ్యం కొరకు వైద్య ఆరోగ్యశాఖ అందించిన వ్యాధి నిరోధక టీకాల పట్టిక రూపంలో ఉన్న ప్రతి వ్యాక్సిన్ ఇప్పించాలని కోరారు .ప్రతి ఆరోగ్య మందిరంలో ఓ ఆర్ ఎస్ కార్నర్ నిర్మించాలని ప్రజలకు ఎలాంటి ఆరోగ్య సమస్యలు వచ్చిన తగిన చికిత్సలు చేయాలని, ఎంచాలాలలో వచ్చు సమస్యలపై అవగాహన కల్పించాలని తెలిపారు. ప్రభుత్వము నిర్దేశించిన లక్ష్యాలను చేరుకోవాలని ఆశా కార్యకర్త నుండి అందరూ సమన్వయంతో పనిచేసి తగిన ఫలితాలు రాబట్టాలని కోరారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ డెమో అనిల్ కుమార్, సి ఓ లు కొర్నెల్ ,వైకుంఠం ,ఆరోగ్య కార్యకర్తలు, మునిసిపాలిటీ హెల్త్వర్కర్స్, సిబ్బంది, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.